వరంగల్ వాయిస్
Evening Daily
www.warangalvoice.net
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 127 బుధవారం | 15 నవంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5


## విధుల్లో అప్రమత్తంగా ఉండాలి




8లో..

ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ముగించాలి

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

# పశ్చిమలో కారు జోరు

## గల్లీ గల్లీ చుట్టి వస్తున్న వినయ్

ఓటర్ల దీవెనలు పొందుతూ..

అడుగడుగునా మద్దతు తెలుపుతున్న జనం

వృద్ధులు, మహిళల ఆశీర్వాదంతో ముందుకు

అభివృద్ధి, సంక్షేమమే ప్రథమ ఎజెండాగా ప్రచారం




పశ్చిమ నియోజకవర్గ ప్రచారంలో కారు దూసుకుపోతోంది.. ఇంటి ముందు అభివృద్ధి.. కంటి ముందు అభ్యర్థి.. మీ బిడ్డగా వచ్చా..ఆశీర్వదించి మరోసారి అసెంబ్లీకి పంపండి. ఒకసారి ఆలోచించండి.. అభివృద్ధి చేసిన కారుకే మీ ఓటు వేయండి అంటూ ఆకట్టుకునే నినాదాలతో వరంగల్ పశ్చిమ బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ ప్రజల్లోకి వెళ్తున్నారు. ప్రచారంలో భాగంగా స్థానిక నాయకులు, శ్రేణులతో గల్లీ గల్లీ చుట్టి వస్తున్నారు. దారి పొడవున అభివాదం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ప్రజలకు చేరువై వారి మద్దతు కూడగడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులను, మహిళలని కలిసి మీ ఆశీర్వాదం ఉండాలంటూ దీవెనలు తీసుకుంటున్నారు. ఆత్మీయ సమ్మేళనాలతో అన్ని వర్గాలతో మమేకమవుతూ ప్రజలకు రాష్ట్ర సర్కారు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వివరిస్తున్నారు. ఈ సందర్భంగా తమ వద్దకు వచ్చిన వినయ్ భాస్కర్ కు అండగా ఉంటామంటూ స్థానికులు హామీ ఇస్తున్నారు. మా ఓటు మీకేనంటూ జై కొడుతున్నారు.

- వరంగల్ వాయిస్, హనుమకొండ

వివరాలు 2లో..



8లో

## ప్రచారంలో దూసుకెళుతున్న బీజేపీ

27వ డివిజన్‌లో పాల్గొన్న గంట రవికుమార్

## 18న నగరానికి అమిత్ షా

ఎన్నికల ప్రచార సభలో పాల్గొననున్న కేంద్ర మంత్రి

ఖిలావరంగల్ వాకర్స్ గ్రౌండ్‌ను పరిశీలించిన బీజేపీ నేతలు



8లో..



8లో

## బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యం

తూర్పు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొండా సురేఖ

పండ్లు, కూరగాయల మార్కెట్‌లో విస్తృత ప్రచారం

వరంగల్ వాయిస్ Evening Daily
బుధవారం 15, నవంబర్ 2023
www.warangalvoice.net





# పశ్చిమలో కారు జోరు

**గల్లీ గల్లీ చుట్టి వస్తున్న వినయ్**

**ఓటర్ల దీవెనలు పొందుతూ.. వృద్ధులు, మహిళల ఆశీర్వాదంతో ముందుకు**

**అడుగడుగునా మద్దతు తెలుపుతున్న జనం**

**అభివృద్ధి, సంక్షేమమే ప్రథమ ఎజెండాగా ప్రచారం**

ప్రచారంలో కారు దూసుకుపోతోంది. వరంగల్ పశ్చిమ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ తనదైన శైలిలో ప్రచారం చేస్తూ అందరినీ ఆకట్టుకుంటున్నారు. నాయకులు, కార్యకర్తలతో నియోజకవర్గం మొత్తం చుట్టి వస్తున్నారు. ప్రతి గడప గడపకూ ఎన్నికల మేనిఫెస్టోను చేరవేస్తున్నారు. ఆత్మీయ సమ్మేళనాలతో అన్ని వర్గాలతో మమేకమవుతూ ప్రజలకు రాష్ట్ర సర్కారు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వివరిస్తున్నారు. కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా సకల జనులు వినయన్నకు అండగా నిలుస్తామంటూ హామీ ఇస్తున్నారు. కారు గుర్తుకే ఓటేస్తామని నినదిస్తున్నారు.

## నిరంతరం ప్రజాసేవ చేస్తా..

మీరే నా బలం.. బలగమని బీఆర్ఎస్ పశ్చిమ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ ప్రచారం సాగిస్తున్నారు. మీ ఆశీర్వాదం ఉన్నంతవరకు ప్రజాసేవ చేస్తానంటున్నారు. గత ఐదేళ్లుగా కనబడని వ్యక్తులు ఓట్ల కోసం వస్తున్నారు.. అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరిస్తున్నారు. ప్రజా సమస్యలపై వారికి అవగాహన లేదంటున్నారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు పట్టించుకోని నాయకులు నేడు మొసళి కన్నీరు కారుస్తూ ఎన్నికల్లో తనపై యుద్ధం చేసేందుకు సిద్ధపడ్డారన్నారు. ప్రజల సమస్యలపై ఏమాత్రం అవగాహన లేని వారు బరిలో ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చే వారంటీ లేని గ్యారెంటీలను నమ్మవద్దని వినయ్ భాస్కర్ కోరారు. ఈ ఎన్నికల్లో మరోసారి తనను గెలిపిస్తే మరింత అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన గెలుపు కోసం యువత ముఖ్యపాత్ర పోషించాలని ఆయన కోరారు.

## ఆశీర్వదించండి..

ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరోమారు ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి.. అభివృద్ధిని నిరంతరం కొనసాగిస్తానని దాస్యం వినయ్ భాస్కర్ హామీ ఇస్తున్నారు. పదేళ్లలో మన రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి మరే రాష్ట్రంలోనూ కనిపించదన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాయన్నారు. దీంతో ప్రజల మద్దతు తనకే ఉందన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో ప్రతిపక్షాలకు డిపాజిట్లు గల్లంతవుతాయని జోస్యం చెప్పారు. ప్రతిపక్ష నాయకులు ఎన్నికల వేల మాత్రమే కనిపిస్తారని, వారిని నమ్మి మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని వినయ్ కోరారు.





## కాంగ్రెస్ వస్తే కష్టాలే..

కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో కరెంట్, సాగు, తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డ విషయం ప్రజలు గుర్తు చేసుకోవాలని వినయ్ భాస్కర్ కోరారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ గా నిలిచిందన్నారు. ప్రతి ఒక్కరు కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటికి వివరించాలన్నారు. పార్టీ మేనిఫెస్టో వివరాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం అనే విషయాన్ని యువత ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు పడేలా చూడాలన్నారు. ప్రతి కార్యకర్తకు ఎల్లవేళలా అండగా ఉంటానని కుల సంఘాలు, పొదుపు పరపతి సంఘాలు సంఘటితంగా పనిచేయాలని కోరారు. గతంలో అవకాశాలు కల్పిస్తే ఎంతో అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. మరోసారి అవకాశం ఇస్తే రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తానన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. తాను చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రభుత్వ పథకాలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రత్యర్థి పార్టీలకు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలంతా పార్టీ విజయం కోసం సైనికుల్లా కదిలిరావాలన్నారు. ఐక్యతతో పని చేసి విజయశంఖారావం పూరించాలని వినయ్ భాస్కర్ సూచించారు. మనమంతా ఒకే వర్గం.. అదే కేసీఆర్ వర్గం అని ఆయన స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి..

రాష్ట్రంలో గడపగడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని వినయ్ భాస్కర్ వెల్లడించారు. బడుగు, బలహీన వర్గాలు, పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తోందని వరంగల్ పశ్చిమ బీఆర్ ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఎంతో అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వం పై విపక్ష నేతలు విష ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో ప్రజలకు కన్నీళ్లే మిగిలాయని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు మంచి చేస్తుంటే.. ప్రతిపక్షాలు అడ్డుపడడమే కాకుండా దుష్ప్రచారం చేస్తున్నాయని ఆయన ధ్వజమెత్తారు. పది కాలాలపాటు సీఎంగా కేసీఆర్ ఉంటేనే సంక్షేమ పథకాలు పేదలకు అందుతాయన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ అనేక పథకాలు అమలు చేస్తుండడంతో ప్రపంచ దేశాలు తెలంగాణ అభివృద్ధి వైపు చూస్తున్నాయని గుర్తు చేశారు. ఎన్నికల సమయం దగ్గర పడడంతో వివిధ రాజకీయ పార్టీలు కల్లబొల్లి మాటలు చెబుతూ మీ ముందుకు వస్తున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ సాధించడం ఖాయం అన్నారు. సీఎం కేసీఆర్ ను ముచ్చటగా మూడోసారి సీఎంగా ఆశీర్వదించాలని వినయ్ భాస్కర్ కోరారు. అలాగే భారీ మెజార్టీతో తనను మరోసారి ఎమ్మెల్యే గెలిపించాలని ఆయన వేడుకున్నారు.





# సర్వాయి పాపన్న గుట్టను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

## హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** సర్దార్ సర్వాయి పాపన్న గుట్టను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం పొన్నం ప్రచార కార్యక్రమంలో భాగంగా సైదాపూర్ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా సర్వాయిపేటలో పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాచరికపు వ్యవస్థ నీడలో జమీందార్లు, జాగీర్దార్ల అరాచకాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన వీరుడు సర్వాయి పాపన్న అని, దళిత, బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు పాపన్న అని పొన్నం అన్నారు. నిజాం నిరంకుశవాదుల దుర్మార్గాలకు వ్యతిరేకంగా పోరాడిన సర్వాయి పాపన్న నివాసమున్న ఈ గొప్ప ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని పొన్నం అన్నారు. సర్వాయి పాపన్న జీవిత చరిత్ర లో అత్యంత కీలక ఘట్టమైన సర్వాయిపేట్ చరిత్రను పర్యాటకులు సందర్శించేలా రూపొందిస్తామని పొన్నం హామీ ఇచ్చారు. సర్వాయి పేట్ ను పర్యాటక కేంద్రంగా మారిస్తే ఈ ప్రాంత ప్రజలకు ఎన్నో రకాల ఉపాధి అవకాశాలు దొరుకుతాయని పొన్నం అభిప్రాయపడ్డారు. తాను ఎమ్మెల్యేగా గెలవగానే సర్వాయిపేట్ అభివృద్ధి కోసం కృషిచేస్తానని పొన్నం ప్రజలకు హామీ ఇచ్చారు.

# దాస్యం వినయ్ భాస్కర్ వాహనం తనిఖీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ములుగు రోడ్డులోని ఐశ్వర్య గార్డెన్స్ దగ్గర ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ పోలీసులకు తన వాహన తనిఖీకీ పూర్తిగా సహకరించారు. ఎన్నికలలో ప్రజలను మభ్యపెట్టె వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవకతవకలు లేకుండా జరిగేందు కోసం పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆయన సూచించారు

# అరూరికి భారీ మోజారిటీ ఖాయం



**వరంంగల్ వాయిస్, పర్వతగిరి :** జడ్పీటీసీ సింగ్ లాల్ పార్టీ మారడం వల్ల బీఆర్ఎస్ పార్టీకి గాని, ఎమ్మెల్యే అరూరి రమేష్ కి గాని ఎలాంటి నష్టం లేదని పర్వతగిరి మండల ఎస్టీ గ్రామ పంచాయితీల ప్రజా ప్రతినిధులు స్పష్టం చేశారు. బుధవారం హనుమకొండ ప్రశాంత్ నగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో పర్వతగిరి పర్వతగిరి మండల ఎస్టీ గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు అరూరి రమేష్ ను కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సింగ్ లాల్ పార్టీ వీడడం వల్ల నష్టం కంటే లాభామే ఎక్కువ అని అన్నారు. అరూరి రమేష్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పర్వతగిరి మండల ఎస్టీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లునావత్ కమల పంతులు, వెంకన్న నాయక్, జితేందర్ రెడ్డి, మార్కెట్ డైరక్టర్ యాకంతం, జిల్లా నాయకులు యుగేందర్ రావు, ఎస్టీ గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వినయ్ భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

## గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ గౌడ కుల సంఘం ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ గౌడ్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం చెల్లించాల్సిన రూ.20 కోట్ల రూపాయలను మాఫీ చేశారని అన్నారు. గౌడ కులస్తుల సొసైటీని ఏర్పాటు చేసి అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదని తెలిపారు. గౌడ కులస్తుల భవన నిర్మాణం కోసం కోకాపేటలో ఐదు ఎకరాలు ఇచ్చిన ఘనత కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు. రాష్ట్ర మొత్తంలో 32లక్షల మంది గౌడ కులస్తులు ఉన్నారని, ప్రతి ఇంటికి, ప్రతి గడపగడపకు ఏదో ఒక సంక్షేమ పథకం అందుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల కోసం బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలు, అదేవిధంగా విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం విదేశీ విద్య కోసం రూ.20లక్షలు కూడా ఇస్తున్నారని అన్నారు. మహిళల పెళ్లిళ్లకు కల్యాణ లక్ష్మి పథకం ద్వారా రూ.100116లు ఇస్తున్నారని అన్నారు. దాస్యం వినయ్ భాస్కర్ బీసీ బిడ్డ అని, బీసీ బిడ్డను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ఐటీ హబ్ గా, ఎడ్యుకేషనల్ హబ్ గా, కల్చరల్ హబ్ గా అభివృద్ధి చెందిందన్నారు. జంక్షన్ల నిర్మాణం, అనేక అభివృద్ధి పనులు, ఫ్లైఓవర్ల నిర్మాణం జరిగిందని తెలియజేశారు. గౌడ కులస్తులకు నీరా కేఫ్ లను ఏర్పాటుచేసి, వారు ఆర్థికంగా ఎదగడానికి తోడ్పడుతుందన్నారు. గత ప్రభుత్వాలు చేయాలని ఎన్నో సంక్షేమ పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందన్నారు. కర్ణాటక రాష్ట్రంలో ఆరు స్కీంలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ పథకాల అమలు విషయంలో ఇబ్బంది పడుతుందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు 24గంటల కరెంటు ఇస్తే కర్ణాటక రాష్ట్రంలో 5గంటలు మాత్రమే కరెంటు ఇస్తుందన్నారు. గౌడ సంఘం రాష్ట్ర నాయకులు విద్యాసాగర్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అందరూ అభినందించాలన్నారు. మూతపడ్డ దుకాణాలను తెరిచి గౌడ కులస్తుల్లో ఆనందాన్ని చూస్తుందన్నారు. గతంలో చేయి గుర్తుకు ఓటేస్తే చెయ్యి ఇచ్చిందని, ఇప్పుడు ఆ పార్టీని నమ్మే పరిస్థితిలో లేదన్నారు. ఇప్పుడు ఎన్నికలను ఒక యజ్ఞం లాగా భావించి, అందరూ బీసీ బిడ్డ దాస్యం వినయ్ భాస్కర్ కారు గుర్తుకు ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శ్రీపతి గోపి గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు రమేష్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పట్టపురం ఏకాంతం గౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జనగాని వెంకటేశ్వర్లు గౌడ్, పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్ల పెల్లి జనార్దన్ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు బూర విద్యాసాగర్ గౌడ్, లీగల్ అడ్వైజర్ ముసిగుంపుల అంజయ్య గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు సూరజ్ గౌడ్, బొల్లపెల్లి రవీందర్ గౌడ్, గన్నెబోయిన శరబంధం గౌడ్, బొల్లెపెల్లి సమ్మయ్య గౌడ, శీలం కరుణాగౌడ్, కటుకూరి నాగరాజు గౌడ్, మార్క రవీందర్ గౌడ్, కునూరు కుమార్ గౌడ్, మాచర్ల కుమార్ గౌడ్, మొగుళ్ల హరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా బీఆర్ఎస్ పార్టీ ప్రచారం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని కాశిబుగ్గ 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్, డివిజన్ ఇంచార్జి ఆర్టీఏ మెంబెర్ గోరంటల మనోహర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వరంగల్ తూర్పు అభ్యర్థి నన్నపునేని నరేందర్ కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ ముఖ్య కార్యకర్తలు వేముల నాగరాజు, నాయకులు, మహిళలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

**20వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం**

నగరంలోని కాశిబుగ్గ 20వ డివిజన్ లో బుధవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చిమ్మని శివ సంతోష్ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గెలవాలని కాశిబుగ్గ 20వ డివిజన్ లో ఇంటింటి ప్రచారం జోరుగా చేశారు. ఈ సందర్భంగా చిమ్మని సంతోష్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వరంగల్ తూర్పు అభ్యర్థి నరేందర్ భారీ మెజార్టీతో గెలుస్తున్నారని వారు తెలిపార. ఈ కార్యక్రమంలో 27వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు తోటా బాలరాజ్, వంశీ, కిరణ్, మురళి, నాగేశ్వరరావు, దూడం ప్రశాంత్, తదితర కార్యకర్తల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటర్లకు బొట్టు పెట్టి ప్రచారం



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల పట్టణ ఒకటో వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ చల్ల ధర్మారెడ్డి గెలుపు కోసం ఒకటో వార్డు బొడ్రాయి హనుమాన్ టెంపుల్ లో చల్లా ధర్మారెడ్డి గెలుపు కోరుతూ హనుమాన్ టెంపుల్ లోని పూజలు నిర్వహించారు. గులాబీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి ప్రచారం చేశారు. చల్లా ధర్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ముచ్చటగా మూడోసారి అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఒకటో వార్డు కౌన్సిలర్ మణికొండ సంపత్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కన్నీళ్లే

## పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కష్టాలు కొని తెచ్చుకున్నట్టేనని పరకాల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గీసుగొండ మండలంలోని చంద్రయ్యపల్లె గ్రామంలో బుధవారం ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు ప్రజలు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో కొత్త పింఛన్ రావాలంటే, అప్పటికే పింఛన్ వస్తున్న వారు చనిపోతేనే వచ్చే అవకాశం ఉండేదని గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత పింఛన్‌ను క్రమంగా పెంచామని తెలిపారు. ఈ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత క్రమంగా రూ.5,016కు పెంచుతామని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు ఉంటే వార్త..నేడు బీఆర్ఎస్ పాలనలో కరెంటు పోతే వార్త అని, నాడు రైతు ఆత్మహత్యలు..నేడు రైతు రైతుబంధులు..ఇవన్నీ ప్రజలు గమనించాలని కోరారు. అధికార దాహంతో ప్రజలను మోసం చేయాలని కాంగ్రెస్, బీజేపీలు చూస్తున్నాయని విమర్శించారు. నేడు నేను చేసిన అభివృద్ధి మీ ఇంటి ముందు, కంటి ముందు ఉందని, పని చేసే వారికి పట్టం కట్టండి, మళ్లీ ఆశీర్వదించండని చల్లా కోరారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి యువత భవిష్యత్ కు బాటలు వేస్తానని అన్నారు. నేడు పరకాలలో బరిలో ఉన్న ప్రతిపక్ష నాయకులు ప్రజల కష్ట నష్టాలు తెలిసిన వారు కాదని, ఎన్నికల్లో ఓడిపోయాక వారి అడ్రస్ ఉండదని ఎద్దేవా చేశారు. పక్క నియోజకవర్గ ప్రజలు తరిమికొడితే ఇక్కడికి వచ్చారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. అనంతరం గీసుగొండ మండలం రాంపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily
బుధవారం 15, నవంబర్ 2023
www.warangalvoice.net

# ఎమ్మెల్యే గండ్రకు ఓట్లడిగే నైతిక హక్కు లేదు

## కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** చేయి గుర్తు పై గెలిచి బీఆర్ఎస్ పార్టీకి వెళ్లి ఆవిడ కోసం వెళ్లానని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మండలంలో చేసిన అభివృద్ధి శూన్యమని, ఆయనకు ఓటు అడిగే నైతిక హక్కు లేదని భూపాలపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో జీఎస్ఆర్ చేపట్టిన ప్రజా దీవెన యాత్ర బుధవారం మండలంలోని సాధనపల్లి, రాజుపల్లి, కాట్రపల్లి, నూర్జహాన్ పల్లి, సూర్య నాయక్ తండా, కొప్పుల గ్రామాలలో కొనసాగించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనని గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం నూర్జాన్పల్లిలో జీఎస్ఆర్ మాట్లాడుతూ మండలంలో అంతర్గత రోడ్డు లేక, బస్సు సౌకర్యం లేక, మండలంలో అంబులెన్స్ సౌకర్యం లేక, కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, పేదవారికి ఇండ్లు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా గండ్ర వెంకటరమణారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ గా గండ్ర జ్యోతి ఉండి ప్రజా సంక్షేమం మరిచి వారి సొంత ప్రయోజనాలు చూసుకున్నారని ఆరోపించారు . నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లిన రాష్ట్రంలో, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారం రావాలని ఆ పార్టీకే ఓట్లు వేస్తామని ప్రజలు చెప్తున్నట్లు ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు పూర్తిగా విశ్వాసం నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ గతంలో రైతులకు ఒక లక్ష రుణమాఫీ చేసి మళ్లీ కొత్తగా లక్ష రూపాయల అప్పు ఇచ్చిందని, ఉచితంగా కరెంటు అందజేసిందని, ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి పేద ప్రజలకు వైద్య సేవలు అందించిందని, చదువుకునే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇచ్చిందని తెలిపారు. ఇప్పుడు కూడా అలాంటి పథకాలు కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని ప్రజలు దృఢ సంకల్పంతో ఉన్నారని పేర్కొన్నారు. అదేవిధంగా మరోవైపు పార్టీ మారిన వ్యతిరేకత, ప్రభుత్వ వ్యతిరేకత కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో ఎదురులేదన్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ సమస్యలే నా వ్యాపారం, వారి కుటుంబ ఇబ్బందులే నా వృత్తిగా పని చేస్తానని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు రెండుసార్లు తక్కువ ఓట్లతో ఓడిపోయారని, ఈసారి ప్రజలు అవకాశం ఇచ్చి గెలిపించాలని కర్ణాటక రాష్ట్ర మల్లూరు ఎమ్మెల్యే కే వై నంజ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పం కిషన్, దూదిపాల బుచ్చిరెడ్డి, పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, చిందం రవి, మారేపల్లి రవీందర్, వైనాల కుమారస్వామి, వరదరాజు, గట్టయ్య, సాదు నాగరాజు, మారపల్లి రమేష్, బాసని మార్కండేయ, దుబాస్ కృష్ణమూర్తి, బాసని శంకర్, వలుపదాసు రాము, పాల్గొన్నారు.

## చల్లాను గెలిపించాలని ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని పలు గ్రామాలలో పరకాల శాసనసభ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గెలుపు కోరుతూ బుధవారం ఇంటింటికి బొట్టు కార్యక్రమాన్ని బీఆర్ఎస్ శ్రేణులు చేపట్టారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆయా గ్రామాలలోని మహిళలు ఇంటింటికి తిరిగి చల్లా ధర్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నర్సక్క పల్లి గ్రామంలో సర్పంచ్ తిప్పర్తి సాంబశివరెడ్డి, జెడ్పిటిసి కోడెపాక సుమలత కరుణాకర్ ,రాయపర్తి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ రావుల సరిత రాజిరెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పోశాల భిక్షపతి ఆధ్వర్యంలో, ముత్యాలపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ బొట్ల సంధ్య, మహిళా కమిటీ అధ్యక్షులు ఓరుగంటి లలిత ఆధ్వర్యంలో, చౌటుపర్తి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ గూడెం కృష్ణమూర్తి ,ఉప సర్పంచ్ కొత్త విష్ణువర్ధన్, గ్రామ కమిటీ అధ్యక్షులు కే రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు రాయడి రమేష్, గోగుల ప్రేమలత, బాయిని అరుణ , ముదాస్తు రాణి, గూడెం నరేష్, యూత్ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు ఆగం చేసే పథకాలు

### వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేష్



**వరంగల్ వాయిస్, మడికొండ :** ఆరు గ్యారంటీ పథకాలు మన బతుకులను ఆగం చేసే పథకాలని, కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారంటీ పథకాలతో ఆగమాగం తిరుగుతూ ప్రజలను మభ్య పెడుతున్నారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మడికొండ మెట్టుగుట్ట ద్వారం నుంచి మడికొండ చౌరస్తా వద్ద అరూరి రమేష్ రోడ్ షో ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. మడికొండ గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీనీ ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. మీ అందరి బిడ్డగా మరోసారి ఆదరించాలని, మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇస్తున్నానన్నారు. భారీ మెజారిటీతో గెలిపించి బీఆర్ఎస్ పార్టీనీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావాలని, కేసీఆర్ ను మరోసారి సీఎం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, 46, 64వ డివిజన్ల కార్పొరేటర్లు మునిగాల సరోజన్, ఆవాల రాధికా రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు దువ్వ శ్రీకాంత్, బొల్లికొండ వినోద్, సీనియర్ నాయకురాలు ఏల్లావుల లలిత యాదవ్, సీనియర్ నాయకులు కుందూరు రాజేష్ రెడ్డి, పోలంపెల్లి రామ్మూర్తి, మెట్టుగుట్ట ఆలయ చైర్మన్ దువ్వ నవీన్, వివిధ కుల సంఘాల పెద్దలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రెబెల్ అభ్యర్థి నెహ్రూ నాయక్ విత్ డ్రా



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** తెలంగాణ రాష్ట్ర అధికార పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థి రెడ్యానాయక్ కు పోటీగా ఇతర నేతల నామినేషన్ వేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ నుంచి ఆ పార్టీ ఇంచార్జి రాంచంద్రు నాయక్, బీఆర్ఎస్ నుంచి రెడ్యా శిష్యురాలు కవిత నామినేషన్లు వేశారు. ఇదిలా ఉండగా ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించి తీవ్ర అసంతృప్తి, నిరాశకు గురైన మాలోతు నెహ్రూ నాయక్ కాంగ్రెస్ (రెబల్) తిరుగుబాటు అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది. కాంగ్రెస్ నుంచి బీ ఫాం అందుకున్నఅభ్యర్థి జాటోత్ రాంచంద్రు నాయక్ కు పోటీగా మాలోతు నెహ్రూ నాయక్ నామినేషన్ దాఖలు చేయటంతో నెహ్రూ నాయక్ ప్రత్యర్థుల బరిలో ఉంటారేమోనని ఆందోళన కాంగ్రెస్ వర్గాలను వెంటాడింది. కాంగ్రెస్ ముఖ్య నేతలు జోక్యం చేసుకొని పోటీ నుంచి తప్పుకోవాలని సూచించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏఐసీసీ సభ్యులు మాజీ సభ్యులు, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి బుజ్జగించారు. పార్టీ అధికారంలోకి రాగానే నామినేటెడ్ పదవీ ఇస్తామని హామీ ఇవ్వటంతో నెహ్రూ నాయక్ తన నామినేషన్ ను బుధవారం ఉపసంహరించుకున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊపిరి పీల్చుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి జాటోత్ రాంచంద్రనాయక్ కు మద్దతు పలుకుతూ ఆయన గెలుపుకు కృషి చేయాలని తన వర్గానికి పిలుపునిచ్చారు.

## చల్లా ధర్మారెడ్డి గెలుపే లక్ష్యం



**వరంగల్ వాయిస్, నడికూడ :** పరకాల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి గెలుపే లక్ష్యంగా బుధవారంనడికూడ మండల కేంద్రంలో మహిళలు ఇంటిఇంటికి తిరుగుతూ బొట్టు పెట్టి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు దురిశెట్టి రజిత, అనిత, సత్యలక్ష్మి, విజయలక్ష్మి, హిమబిందు, గ్రామ ఇంచార్జి సుధాటి వెంకన్న, గ్రామ కమిటీ అధ్యక్షుడు నారగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రావుల కిషన్, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, ప్రభాకర్ రావు, వార్డు సభ్యులు సారయ్య, రాజు, యూత్ అధ్యక్షుడు దుప్పటి సుమన్, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గ ఎల్బీనగర్ లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి ఎర్రబెల్లి రావును గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోమాకుల నాగరాజు, ముల్క అమర్, చందనాల పద్మ, గడ్డం మహేష్, సిద్దోజు సరస్వతి, గుండు శివానంద్, బస్వరాజు, రాధిక, బాలు, లిలిత, స్వరూప, పుణ్యవతి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్సేన్ నాయక్‌ను గెలిపించండి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మానుకోట అసెంబ్లీ నియోజకవర్గంలో మానుకోట ఎమ్మెల్యే బీజేపీ అభ్యర్థి జాటోతు హుస్సేన్ నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టణంలోని అన్ని వార్డులలో బుధవారం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. స్థానిక 14వ వార్డు రామచంద్రపురం కాలనీలో మానుకోట పట్టణ ఓటర్లను హుస్సేన్ నాయక్ కు ఓటు వేసి గెలిపించాలని పట్టణ కోశాధికారి నారోజు సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మానుకోట పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లె సందీప్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్, పట్టణ కోఆర్డినేటర్లు తిరుపతి నాయక్, వెంకన్న నాయక్, సురేందర్, బూత్ అధ్యక్షుడు ముత్యాల ఉపేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ గూటికి కొనసాగుతున్న వలసల పర్వం



**వరంగల్ వాయిస్, రేగొండ :** టేకుమట్ల మండలం వెల్లంపల్లి, రేగొండ మండలం తిరుమలగిరి గ్రామాల నుంచి కాంగ్రెస్, బీజేపీ ముఖ్య నాయకులు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. టేకుమట్ల మండలం బెల్లంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రేగొండ మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు, ముఖ్య నాయకులు, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి శాసనసభ్యుడు గండ్ర వెంకట రమణారెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు రాజయ్య సమక్షంలో భారత రాష్ట్ర సమితిలో చేరారు. ఈ మెరుకు వరకు పార్టీలోకి వారిని ఆహ్వానించి కండువాలు కప్పి స్వాగతించారు.బీఆర్ఎస్ లో చేరిన వారిలో వెల్లంపల్లి నుంచి బొజ్జ పెల్లి చంద్రయ్య, బాలయ్య, మిట్టపల్లి సవాకర్, రజనీకర్, కృష్ణ, రేణిగుంట కిరణ్, తిరుమలగిరి నుంచి మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పూలబోయిన విజయేందర్, మాజీ అధ్యక్షుడు దేశిని రవీందర్, లంబాని సంపత్, పాలడుగుల బాబురావు, సుంకరి రవీందర్, సుంకరి కుమారస్వామి, పడాల శ్రీధర్, మసిరగాని రంజిత్, రత్నం రమేష్, ఇండ్ల సారంగం, గుండారపు రమణారెడ్డి ఉన్నారు.

## పదేళ్ల అభివృద్ధికి పట్టం కట్టండి



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** మండలంలోని పలు గ్రామాలలో బుధవారం మహబూబాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ లో గత ప్రభుత్వాల హయాంలో కరువు, కాటకాలు, మట్టికోటను, సిరి సంపదల మానుకోటగా చేసిన ఘనత గులాబీ జెండాదేనని కొనియాడారు. కనీసం ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలకు నోచుకోని మన మానుకోట గడ్డకు మెడికల్ కళాశాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిదని, అలాంటి మంచి పనులను మన ముంగిటకు తెచ్చిన కేసీఆర్ సర్కారుకు మరోసారి అండగా ఉండాలని మహబూబాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ కోరారు. నెల్లికుదురు మండలం బ్రాహ్మణకొత్తపల్లి, బోడ్లడ గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పాల్గొని తన కారు గుర్తుకు ఓటేసి, ఢిల్లీ పార్టీలను తరిమి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, నడికూడ :** పరకాల నియోజకవర్గంలోని నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి గెలుపు కోరుతూ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ నర్సక్కపల్లి గ్రామంలో ఆరు గ్యారెంటీ పథకాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత పది సంవత్సరాల నుంచి మాటలతో మాయలు చేస్తున్న బీఆర్ఎస్ మోసకారి మాటలను నమ్మొద్దని, ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలని కోరారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో సంవత్సరాలు ప్రజాస్వామ్య పాలన చేసిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలన్నారు. పరకాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి చాలా సౌమ్యుడని, ప్రజలను కన్నబిడ్డలా చూసుకునే వ్యక్తి అని, ఆయనను ఆదరించి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు జుంకా జువా కుమారస్వామి, కామెడీ వెంకటరెడ్డి, ఎక్స్ వార్డ్ నెంబర్ రమణారెడ్డి, బుర్ర సురేందర్, తలగంప రాజు, తలగంప రవి, కోడెపాక ఐలయ్య, కిన్నెర మల్లేష్, ముంజ విజేందర్, ఆవుల సుమన్, తిప్పర్తి తిరుపతి రెడ్డి, గుండా శంకరయ్య, మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## గంజాయి పట్టివేత



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** రెండున్నర లక్షల విలువగల ఎండు గంజాయిని పట్టుకున్నట్లు సీఐ హతీరాం, ఎస్సై తోట మహేందర్ తెలిపారు. బీహార్ కు చెందిన సత్యేంద్రషాహ్ వరంగల్ కు ఎండు గంజాయిని తరలిస్తుండగా అమీన్ పేట గ్రామ సమీపంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తిని చూసి పారిపోతున్న క్రమంలో పట్టుకున్న పోలీసులు విచారించి వివరాలు సేకరించారు. విశాఖపట్నం నుంచి బీహార్ కు 9.500 కిలోల గంజాయిని తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సుమారు దీని విలువ రూ. 2,50,000 ఉంటుందని తెలిపారు. గంజాయి తరలిస్తూ పట్టుబడ్డ వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఫణి కుమార్, పోలీస్ సిబ్బంది, వీఆర్ఏలు పాల్గొన్నారు.

# దాస్యం వినయ్ భాస్కర్‌కు ఓటమి తప్పదు

### కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాజీపేట 47 వ డివిజన్ బాపూజీ నగర్ లో నేడు (15-11-2023) డివిజన్ అధ్యక్షుడు షేక్ అజ్గర్, డివిజన్ నాయకులు నాగరాజుల ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బీజేపీల నుంచి పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాజీపేట బాపూజీ నగర్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కర్ణాటక రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దినేష్ గుండురావు పాల్గొని కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కర్ణాటక మంత్రి దినేష్ గుండు రావు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాజీపేటలో భారీగా కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై పార్టీలో చేరుతున్న క్రమంలో స్థానిక ఎమ్మెల్యే అనుచరులు కొందరు పార్టీలో చేరుతున్న వారిని చెదరగొట్టే ప్రయత్నం చేశారని, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఓటమిని ఈ చర్యతో ఒప్పుకున్నట్లు భావిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అబద్దాలతో మాయమాటలతో అప్పులు చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ ఓట్లు కొనుగోలు ద్వారానే గెలవాలని వక్రబుద్ధిని చూపిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు, స్థానిక ఎమ్మెల్యే విజయభాస్కర్ ఆటలు సాగవన్నారు. ప్రజలంతా తిరుగుబాటుకు సిద్ధమయ్యారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక, తట్టుకోలేక మతిభ్రమించి, ఎమ్మెల్యే వినయ్ తన అనుచరులు ఏం చేస్తున్నారో వారికి అర్థం కావడంలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎవరికీ భయపడవద్దని మీకు ఎల్లవేళలా అండదండగా ఉంటానని నాయిని రాజేందర్ రెడ్డి భరోసా ఇచ్చారు. పేదల సంక్షేమం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమనివరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాజీపేటను పూర్తిగా స్థానిక ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ నిర్లక్ష్యానికి గురిచేసి అధోగతి పాలు చేశారని మండిపడ్డారు. కళకళలాడే కాజీపేటను వెల వెల బోయే విధంగా చేశారని విమర్శించారు. దీంతో ప్రజలందరూ తిరుగుబాటుకు సిద్ధమయ్యారని, ఈ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని బొంద పెడతారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో శైలజ, రేణుక, అనిత, కళావతి, నిహారిక, నాగమణి, ఒజున్నిసా, మమత, జ్యోత్స్న, భాగ్య, ఝాన్సీ, కార్తీక్, సోను, పృథివి, శోభ, పవన్, చిన్న బాబు, నాగరాజు, బాలకృష్ణ, కొమురమ్మ, సరస్వతి, సానియా, జరీన, రాధిక, అస్మా తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ అధ్యక్షుడు షేక్ అజ్గర్, అసెంబ్లీ ఏఐసీసీ ఇంచార్జి సందీప్, పీసీసీ పార్లమెంట్ ఇంచార్జి శోభారాణి, జిల్లా అధికార ప్రతినిధి మహమ్మద్ అంకూస్, మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి, సంచు అశోక్, ఇప్ప శ్రీకాంత్, గరిగే శివ, టి.మానస మధు, అరూరి సాంబయ్య, కొండా శివ, సారయ్య, దువ్వ రాజులూ, దువ్వ వీర వెంకట రాజులూ, దువ్వ రేవతి, బబ్లూ (బిలాల్) బాలకృష్ణ, సిరాజుద్దీన్, హలీముద్దిన్, పోగుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# శీ కుంకుమేశ్వర దేవస్థానంలో మహ అన్నదానం



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసోత్సవ పూర్వక వజ్రాగ్రధిత పాశుపత మహారుద్రయాగ సహిత ఆకాశదీపోత్సవ మహా అన్నదాన కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మశ్రీ కోమాళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ ఆచార్యత్వమున, ఆలయ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు అధ్యక్షతన అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ఉదయం సుప్రభాత సేవ, ఉత్సవ అనుజ్ఞ విగ్నేశ్వర పూజ అనంతరము పరకాల పట్టణంలోని ఆర్ నరసింహమూర్తి జువెల్లర్స్ యజమాని, ధర్మకర్త మండలి సభ్యుడు రావుల కొలను ప్రసాద్ దంపతులు స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జయపాల్ రెడ్డి, కౌన్సిలర్ సుజాత తిరుపతిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, పీఏసీఎస్ చైర్మన్ నలెల్ల లింగమూర్తి, భక్తులు పాల్గొన్నారు.

# కారు గుర్తుతోనే అభివృద్ధి సాధ్యం

### బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి



**వరంగల్ వాయిస్, రేగొండ :** నేడు పదేళ్ల కేసీఆర్ పాలనలో 24గంటల కరెంటు రైతులకు సకల సౌలత్ లు కల్పిస్తూ పచ్చని పంటలతో పల్లెలు పరిమళిస్తున్నాయని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా గోరుకొత్తపల్లి మండలంలోని సుల్తాన్పూర్, వెంకటేశ్వర్ల పల్లె, కోనరావుపేట, కొత్తపల్లి, గాంధీనగర్, నిజాంపల్లి, గోరుకొత్తపల్లి , జగ్గయ్యపేట గ్రామాల్లో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మటికే సంతోష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేస్తూ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణ రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య పాల్గొని సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కొత్తపల్లి గోరి మండలంలో ఊరూరా స్వాగత సుమాంజలు మంగళహారతులతో డప్పు చప్పులతో స్వాగతం పలుకారు. ఈ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రతి ఒక్క గడప గడపకు అమలవుతున్నాయంటే దానికి కారణం కేసీఆర్ ప్రభుత్వమేనని తెలియజేశారు.కాబట్టి ప్రజలందరూ కారు గుర్తుకు ఓటేయమని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మాట్లాడుతూ నియోజకవర్గాన్ని తమ కుటుంబంగా భావించి నిరంతరం అభివృద్ధికి బాటలు వేస్తున్న గండ్ర వెంకటరమణారెడ్డి కి మరోసారి అవకాశం ఇచ్చి ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగించేలా భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, రేగొండ ఎంపీటీసీ మైస సుమలత భిక్షపతి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, జిల్లా యూత్ నాయకులు సాంబారి సాయికుమార్, కానుగంటి లక్ష్మణ్, బైకాని సదానందం, భూపాలపల్లి వ్యవసాయ కమిటీ డైరెక్టర్, మండల పార్టీ కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, జడ్పీటీసీ సాయిని విజయ ముత్యం, సుల్తాన్ పూర్ సర్పంచ్ అంబాల చందు గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ ఆవుల మహేందర్, ఎంపీటీసీ హమీద్, గండు కుమార్ గౌడ్, సర్పంచులు వెంకటేశ్వర్ల పల్లె సర్పంచ్ చిగురుమామిడి రజిత రాజు, జగ్గయ్యపేట సర్పంచ్ పాత పెల్లి సంతోష్, గాంధీ నగర్ సర్పంచ్ దండ బోయిన సంతోష్, నిజాంపల్లి ఎంపీటీసీ సందెల స్వప్న రాంబాబు, సర్పంచ్ మారేపల్లి ఇంద్ర బాపురెడ్డి, లింగంపల్లి శ్వేత రాజు, గోరి కొత్తపల్లి ఎంపీటీసీ ఎంఏ హమీద్, పోచంపల్లి ఎంపీటీసీ ప్రతాపరెడ్డి, అయిలి శ్రీధర్ గౌడ్, దామరంచ పల్లె సర్పంచ్ జూపాక నీల నీలంబరం, రామ గుండాల పల్లె సర్పంచ్ కొమ్మిడి పద్మ కొమరారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ నిమ్మల రాజు, పకిడే నవీన్ యూత్ నాయకులు విష్ణు యాదవ్, గోరుకొత్తపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రఘుసాల తిరుపతి, జిల్లా యూత్ నాయకులు సుదనబోయిన విష్ణు యాదవ్, నిజాంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు చింతం కిరణ్, గండ్ర యువసేన అధ్యక్షులు సుదనబోయిన సుమన్, అమ్ముల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు రావాలంటే కాంగ్రెస్ రావాలి

## పరకాల కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి

**వరంగల్ వాయిస్, పరకాల :** హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండ, ఓగులాపూర్, సీతారంపురం, ల్యాదేల్ల(కాకతీయ యూత్ ) గ్రామాలకు సంబంధించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు ఆ పార్టీని వీడి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వేదికను ఉద్దేశించి రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పదేళ్లుగా గ్రామాల్లో సమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే సంక్షేమ పథకాలు అమలయ్యాయని తెలిపారు. డిసెంబర్ 9న రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపైనే మొదటి సంతకం పెడుతామన్నారు. ఈ కార్యక్రమంలో దామెర మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, సీనియర్ నాయకులు గుడిపాటి శ్రీధర్ రెడ్డి, జన్ను రాంచందర్, దామెర శంకర్, కూనమళ్ల రవీందర్, పుచ్చకాయల లింగరెడ్డి, రసమళ్ల కిరణ్, పోలేపాక భిక్షపతి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల సుధాకర్ పాల్గొన్నారు.

### పరకాల గడ్డపై రేవూరి గెలుపు ఖాయం ..



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి గెలుపు కోసం ప్రజలు మేము భాగస్వాములమంటూ పలు పార్టీల నుంచి వందల సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. బుధవారం ఆత్మకూరు మండలం గూడెపాడు గ్రామం నుంచి బీరం సుధాకర్ రెడ్డి, బీరం రజనీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. రేవూరి ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు కాంతాల సుధాకర్ రెడ్డి, సామల రజనీకర్, మాటేటి వెంకటేష్, వంగరి శ్రావణ్, పరికి ప్రభాకర్, పరికి సాయి, బోటికి విష్ణు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బీరం సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ బీరం రజనీకాంత్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు కందికొండ రఘుపతి, మండల పార్టీ ఉపాధ్యక్షులు చిదురాల శ్రీనివాస్ రెడ్డి, వార్డు మెంబర్ ఓరుగంటి కర్ణాకర్ రెడ్డి, మండల యూత్ నాయకులు కాడబోయిన మహేష్, ఎన్ఎస్ యూఐ జిల్లా నాయకులు పరికి వేణు, పరికి సత్తయ్యలు, పరికిరాల వాసు పాల్గొన్నారు.

# పరకాలలో బోల్తాకొట్టనున్న కారు

## బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల పట్టణానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ మహిళా నాయకురాలు వెలిశెట్టి శారద ఆధ్వర్యంలో 100మంది మహిళా బీఆర్ఎస్ కార్యకర్తలు పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. బుధవారం పరకాల బీజేపీ కార్యాలయంలో పట్టణ బీఆర్ఎస్ మహిళ ముఖ్య నాయకులు ఈ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరగా వారికి పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన మహిళ నాయకులు మాట్లాడుతూ పరకాలలో చల్లా ధర్మారెడ్డి ఏకపక్ష నిర్ణయాలతోనే వ్యతిరేకత మొదలైందన్నారు. తెలంగాణ ఉద్యమం నుంచి పార్టీని పట్టుకొని ఉన్న మా అందరినీ అలసత్వం చేస్తూ ఆయన వ్యతిరేక విధానాలు నచ్చక నేడు పార్టీని వీడి బీజేపీలో చేరినట్లు తెలిపారు. పరకాల పట్టణం నుంచి మిగతా మహిళ నాయకులు అందరూ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి త్వరలో బీజేపీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈరోజు నుంచి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ కోసం ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తూ కాళీ ప్రసాద్ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి మాట్లాడుతూ పరకాలలో కారు బోల్తా పడింది. బీజేపీ కమలం పువ్వు గుర్తు వికసించిందన్నారు. దేశంలో నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ పథకాలే తెలంగాణ రాష్ట్రంలో మనకు కనపడుతున్నాయని ప్రజలందరికీ నరేంద్ర మోడీ గురించి తెలిసి పరకాల నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరుతున్నారని పేర్కొన్నారు. పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, కుక్కల విజయ్, పిట్ట కిషోర్, కుంటమల్ల గణేష్, బలబద్ర రాజు, సంఘ పురుషోత్తం, మంద రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరికల జోరు



**వరంగల్ వాయిస్, పరకాల :** సంగెం మండలం కుంటపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తూ ఆ పార్టీ గ్రామ అధ్యక్షుడు పుల్ల ఎల్లయ్య 50మంది కార్యకర్తలతో బీఆర్ఎస్నాయకుడు, మండల రైతుబంధు కన్వీనర్ కందగట్ల నరహరి ఆధ్వర్యంలో పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు.వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చకనే ఆ పార్టీని వీడుతున్నారని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఖాళీ కావడం ఖాయమని ఎమ్మెల్యే అన్నారు. పార్టీలో చేరిన వారిలో పార్టీ ఉపాధ్యక్షుడు చిర్ర సునీల్, పుల్ల సతీష్, పుల్ల సంతోష్, సూదనపెల్లి ప్రశాంత్, దిలీప్, చిర్ర శ్రీనివాస్, నితిన్, కుమార్, చిరసాద్, సురేష్, సాంబయ్య, రమేష్, అయిలయ్య, చిర్ర బాబులతో పలువురు ఉన్నారు. అలాగే సంగెం మండలం మొండ్రాయి గ్రామ బీజేపీ సీనియర్ నాయకుడు గూడ వీరభద్రయ్య ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు పురం శ్రీనివాస్, సర్పంచ్ కావటి వెంకటయ్య, నాయకులు యార బాలకృష్ణ, జున్న రాజు, రౌతు యుగేందర్, వార్డు మెంబర్లు చిర్ర సాంబరాజు, చంద్రప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికేర్ హాస్పిటల్‌లో బ్లడ్ బ్యాంక్ ప్రారంభం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రకృతిలో కొన్ని వస్తువులను తయారు చేయగలం, సృష్టించగలం కానీ, రక్తాన్ని తయారు చేయలేమమని, అది ఒకరి నుంచి సేకరించాల్సిందేనని, కాబట్టి రక్తదానం ప్రాణదానంతో సమానం అని సెయింట్ పీటర్స్ అధినేత నారాయణరెడ్డి, మెడికేర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ట్రెజరర్ ఫాదర్ జోసఫ్ రెడ్డి అన్నారు. బుధవారం హంటర్ రోడ్ లోని మెడికేర్ హాస్పిటల్ లో సర్వ ప్రేమ సొసైటీ సహకారంతో హాస్పిటల్ డైరెక్టర్ ఫాదర్ చిన్నపరెడ్డి ఆధ్వర్యంలో బ్లడ్ బ్యాంక్ ప్రారంభం, రక్తదాన శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణరెడ్డి, జోసెఫ్ రెడ్డి హాజరై బ్లడ్ బ్యాంక్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రక్తదానం ద్వారా ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో యువకులు, యువ ఫాదర్స్ హాస్పిటల్ సిబ్బంది కలిసి 108యూనిట్ల రక్తదానం చేశారు. చివరగా ఫాదర్ కొలంబియా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యారాణి దాతలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సూపర్డెంట్ డాక్టర్ మహేందర్ రెడ్డి, వైద్య కళాశాల డైరెక్టర్ ఫాదర్ తరుణ్ రెడ్డి, నర్సింగ్ కాలేజీ డైరెక్టర్ బి రాజు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, హాస్పిటల్, వైద్య కళాశాల సిబ్బంది, డాక్టర్లు పాల్గొన్నారు.

# ఉద్యోగులతో స్వీప్ ప్రచారం

## ప్రారంభించిన జిల్లా ఎన్నికల అధికారి శశాంక



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** భారత్ ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం స్వీప్ ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం ప్రభుత్వ ఉద్యోగులతో ఏర్పాటుచేసిన బైక్ ర్యాలీని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య ఆధ్వర్యంలో సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ కాంప్లెక్స్ నుంచి ఉద్యోగులందరూ తమ బైకులపై అండర్ బ్రిడ్జి మీదుగా కోర్టు వరకు అనంతరం అండర్ బ్రిడ్జి నుంచి బస్టాండ్ మీదుగా నర్సంపేట బైపాస్ రోడ్డు ఓవర్ బ్రిడ్జిపై నుంచి ఐడీఓసీకి చేరుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి ఓటరు తమ ఓటు హక్కు బాధ్యతగా వినియోగించుకోవాలని ప్లకార్డులను ద్విచక్ర వాహనానికి తగిలించుకొని ప్రచారం చేస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలకు పట్టం కట్టండి

## మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు



**వరంగల్ వాయిస్, మల్హర్:** అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు అన్నారు. బుధవారం మండలంలోని మల్లారం, చిన్న తూండ్ల, శాత్రాజ్ పల్లి, అడ్వాల పల్లి, పెద్ద తూండ్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్లీ రాష్ట్రం పదేళ్లు వెనకకు వెళుందని, కాంగ్రెస్ హయాంలో మండలంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, మళ్లీ ఇప్పుడు ఎన్నికలు వచ్చే సరికి గ్యారేంటీల పేరుతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. రైతు బంధు, రైతు బీమా, ఆసరా పెన్షన్ ల పెంపు, గృహలక్ష్మి, బీసీ బంధు, దళిత బంధు, 24గంటల విద్యుత్, రైతు రుణ మాఫీ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, మోసపూరిత హామీలు ఇస్తున్న కాంగ్రెస్ పార్టీకి తగిన గుణ పాఠం చెప్పాలని కోరారు. ఉచిత హామీలతో కర్ణాటకలో గద్దెనెక్కి ఏ ఒక్క పథకం కూడా సరిగా అమలు చేయలేదన్నారు. ఇక్కడ కూడా కాంగ్రెస్ ను గెలిపిస్తే కర్ణాటక పరిస్థితే ఉంటుందని, కాబట్టి ప్రజలు గమనించి అభివృద్ధికి చిరునామా అయిన బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవ రెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ రావు, పాక్స్ చైర్మన్ చెప్యాల రామారావు, నాయకులు తాజొద్దిన్, కోట రవి, యాదగిరి రావు, యూత్ నాయకులు జాగరి హరీష్, అజ్మీరా బాలాజీ నాయక్, బూడిద సదానందం, బీసీ సంఘం నాయకుడు విజ్జగిరి సమ్మయ్య, పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్ల ప్రారంభం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ వి.అనిల్ కుమార్ ఆదేశాల మేరకు దేవస్థానాన్ని సందర్శించే భక్తులు, పర్యాటకుల దాహార్తిని తీర్చుటకు దివీస్ లాబోరేటరీస్, హైదరాబాదు వారి సహకారంతో దేవస్థాన ప్రాంగణంలో ఒకటి, మరొకటి పార్కింగ్ స్థలంలో మినరల్ వాటర్ ప్లాంట్లను బుధవారం దేవస్థాన సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి కె.శేషుభారతి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ప్రధానార్చకుడు భద్రకాళి శేషు, అర్చకులు, సిబ్బంది, దివీస్ లాబోరేటరీస్ ప్రతినిధులు శ్రీనివాస్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



# దేవర  తాజా షెడ్యూల్ ప్రారంభం

జూనియర్ ఎన్టీఆర్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం దేవర కొరటాల శివ  డైరెక్ట్ చేస్తున్నాడు. ఫిషింగ్ హార్బర్ విలేజ్, పోర్ట్ మాఫియా నేపథ్యంలో తెరకెక్కుతున్న దేవర షూటింగ్ దశలో ఉంది. గోవాలోని సెట్స్‌లో దేవర అండ్ గ్యాంగ్‌పై వచ్చే చిన్న సెలబ్రేషన్ మ్యూజిక్ బిట్‌ను షూట్ చేసినట్టు ఇటీవలే తారక్ అభిమానులకు మంచి కిక్ ఇచ్చే అప్‌డేట్ అందించింది కొరటాల టీం. షూట్ సందర్భంగా తారక్ సెట్స్‌లో డ్యాన్సర్లతో కలిసి దిగిన ఫొటోలు కూడా నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. తాజాగా మరో ఇంట్రెస్టింగ్ వార్త షేర్ చేసి ఫ్యాన్స్‌ను ఖుషీ చేస్తున్నారు మేకర్స్. దేవర నయా షెడ్యూల్ శంషాబాద్‌లో షూటింగ్ షురూ అయింది. అక్కడి నుంచి రామోజీఫిలిం సిటీకి వెళ్లనుంది తారక్ టీం. జూనియర్ ఎన్టీఆర్‌తోపాటు ఇతర కీలక నటీనటులు తాజా షూట్‌లో పాల్గొంటున్నట్టు ఇన్‌సైడ్ టాక్. దేవరలో తారక్ నుంచి ఫ్యాన్స్ ఆశిస్తున్న ఊర మాస్ ఎలిమెంట్స్ సినిమాలో ఉండబోతున్నట్టు ఫస్ట్ లుక్‌తోపాటు బయటకు వచ్చిన స్టిల్స్ చెప్పకనే చెబుతున్నాయి. దేవరలో బాలీవుడ్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ భైర పాత్రలో (విలన్‌గా) నటిస్తున్నాడు. ప్రకాశ్ రాజ్, టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రంతో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. వీఎఫ్ఎక్స్ పనుల కారణంగా సినిమా అనుకున్న ప్రకారం ఆలస్యం కాకుండా.. క్లైమాక్స్ పోర్షన్‌ను కొరటాల టీం ముందుగానే షూట్ చేసినట్టు సమాచారం. దేవరలో ఎన్టీఆర్‌పై వచ్చే అండర్‌వాటర్ సీక్వెన్స్ సినిమాకే హైలెట్ కానుందట. మల్టీ లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. దేవర రెండు పార్టులుగా రాబోతుండగా.. దేవర పార్ట్ 1 ప్రపంచవ్యాప్తంగా 2024 ఏప్రిల్ 5న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రాన్ని ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్, హరికృష్ణ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.



## యమ సెక్సీ పోజులో శామా సికిందర్

బాలీవుడ్ సోయగం శామా సికిందర్ టెంప్టింగ్ ఎలివేషన్ల గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు ఎలాంటి డిజైనర్స్ ధరించినా అందులో తనదైన మార్క్ తప్పనిసరి. యువతని హీటెక్కించే ఘాటు ఫోజులకు ఏమాత్రం కొదవుండదు. ఎప్పటికప్పుడు ఇన్ స్టా లో సెగలు పుట్టించాల్సిందే. గ్లామర్ ఎలివేషన్లో తనదైన మార్క్ తప్పనిసరంటూ చెలరేగుతుంది. డిజైనర్ దుస్తుల్లో షామా అందాలకి యవత ఫిదా అవ్వాల్సిందే. తాజాగా అమ్మడు సంప్రదాయ చీరందంలో తళుకులీనింది. ఎరుపు రంగు చీర పై మ్యాచింగ్ రవిక ధరించి వీపు అంతా కప్పేసింది. కానీ ఎద అందాల్ని మాత్రం పక్కాగా ప్రొజెక్ట్ చేసింది. ఎర్ర పైట పక్కకు జరిపి మరీ క్యామ్ కి ఫోజులిచ్చింది. ఆ సంగతి మిరర్ లో చెక్ చేసుకుని మరీ పిక్స్ చేసింది. ఇక అమ్మడి అలంకరణ.. చెవులీలు మాత్రం సంథింగ్ స్పెషల్ గా ఫోకస్ అవుతున్నాయి. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. శామా అనుచరగణం కామెంట్లు అంతే ఆసక్తికరం. ఒబెనీ ఖీ।జీట – చరణ్ – మహేష్.. ఎంత క్లోజ్ ఫ్రెండ్స్ అంటే.. ఇలా శామా ఇన్ స్టాలో ఎంత ఫేమస్ అయినా ఏం లాభం? కెరీర్ పరంగా ఎలాంటి ఎదుగుదల లేదు. వృత్తి పరంగా ఇంకా వెనుకబడే ఉంది. 'ప్రేమ్ అగాన్' సినిమాతో బాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ అటుపై 'మన్' ..'ది డెడ్లీ పార్ట్'.. 'బస్తీ'..'దూమ్ ధడాకా'..'కాంట్రాక్ట్' ..'సెక్సాహోలిక్' లాంటి సినిమాల్లో నటించింది. బ్యూటీ చివరిసారిగా నటించిన 'బైపాస్ రోడ్' లో నటించింది. ఆ సినిమా రిలీజ్ అయి మూడేళ్లు అవుతుంది. అప్పటి నుంచి ఇప్పటివరకూ కొత్త అవకాశాలేవి అందుకోలేదు. మరి తాజా ప్రయత్నాలేవైనా ఛాన్సులు తెచ్చి పెడతాయా? అన్నది చూడాలి. సొగసరి ప్రయత్నంలో మాత్రం లోపం లేదు. శక్తి వంచన లేకుండా శ్రమిస్తుంది.

## మళ్లీ దీపిక సెక్సీ మెరుపులు

బాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ బ్యూటీ దీపికా పదుకొణెళి ఇన్ స్టా సంచనాల గురించి చెప్పాల్సిన పనిలేదు. సక్సెస్ అయ్యాను కదా? అని కామ్ గా కూర్చుంటే పనవ్వదని అమ్మడికి బాగా తెలుసు. అందుకే నవతరం నాయికల తోనూ బ్యూటీ విషయంలో పోటీ పడుతుంది. ఎప్పటికప్పుడు అప్ డేట్ అవుతూ తనదైన ప్రత్యేకతని చాటుతుంది. ఆల్ట్రా స్టైలిష్ లుక్ లో అమ్మడు కొలువు దీరే విధానం గురించైతే మరో ముచ్చట అవసరం లేదు. క్యాలెండర్ గాళ్ల్ గా పాపులర్ అయిన తెరంగేట్రం చేసిన హీరోయిన్ కా బట్టి మ్యాగజైన్ కవర్ పేజీల కోసం ఏ రేంజ్ లో సెన్సేషన్ క్రియేట్ చేస్తుందో గెస్ చేయొచ్చు. ఇప్పటికే పలు కవర్ పేజీలపై అందాలు ఆరబోసిన అమ్మడు మరోసారి ప్రఖ్యాత వోగ్ ఇండియా మ్యాగజైన్ పై తళుక్కున మెరిసింది. షూట్ తోకాకుండా ఏకంగా మ్యాగజైన్ తో నెటి జనుల ముందుకొచ్చింది. ఇదిగో ఇక్కడిలా బ్లాక్ కలర్ డిజైన్డ్ దుస్తుల్లో అమ్మడు సెగలు పుట్టిస్తూ కెమెరాకి ఫోజులిచ్చింది. చరణ్ – మహేష్.. ఎంత క్లోజ్ ఫ్రెండ్స్ అంటే.. షోల్డర్ లెస్ గౌను అమ్మడిని హైట్ అంతే గొప్పగా ప్రోజెక్ట్ చేస్తుంది. ఒక చేతిని హిప్ పై ..మరో చేతిని మోకాలిపై బ్యాలెన్స్ చేస్తూ బాడీని కాస్త బెండ్ చేస్తూ ఇచ్చిన భంగిమ ఆకర్షణీయంగా ఉంది. ఈ షూట్ కోసం దీపిక ఎంపిక చేసుకన్న యాక్సరీస్..జ్యువలెరీ మరింత అందాన్ని జోడించాయి. దీపిక పెదాలపై ఎర్రటి లిప్ స్టిక్ ..మ్యాకప్ ప్రతీది అమ్మడిని మరింత అందంగా మలిచాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. ఇక దీపిక సినిమాల సంగతి చూస్తే..బాలీవుడ్ మినహాయిస్తే తెలుగులో పాన్ ఇండియా చిత్రం కల్కితో తెరంగేట్రం చేస్తుంది. ఇందులో ప్రభాస్ కి జోడీగా నటిస్తుంది. భారీ అంచనాల మధ్య తెరకెక్కుతోన్న సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ చిత్రమిది. ఇందులో దీపిక నటన ప్రత్యేకంగా ఉంటుందని చిత్ర యూనిట్ చెబుతుంది.




## మల్టీస్టారర్‌పై కన్నేసిన జవాన్ దర్శకుడు అట్లీ



జవాన్'తో  ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను అలరించిన దర్శకుడు అట్లీ ప్రస్తుతం తదుపరి చిత్రం గురించే ఎక్కువ చర్చ నడుస్తోంది. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో అట్లీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దళపతి విజయ్, షారుక్‌తో ఓ మల్టీస్టారర్  చిత్రం తీసేందుకు రెడీ అవుతున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఈ మలీస్టారర్ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ తో  బిజీగా  ఉన్నాం. త్వరలోనే ఇది తెరకెక్కే అవకాశాలున్నాయి. తాజాగా ఓ పార్టీలో విజయ్, షారుక్ ఖాన్ (ఞారజీఠ సీబీఠ నా సినిమాల గురించి మాట్లాడుకొని నాకు ఫోన్ చేశారు. మల్టీస్టారర్ తీసే ఆలోచన ఉంటే.. అందులో తాను నటించడానికి ఆసక్తిగా ఉన్నట్లు షారుక్ చెప్పారు. అలాగే విజయ్ కూడా ఇదే మాట అన్నారు. అందుకే వాళ్లిద్దరితో ఓ మల్టీస్టారర్ చేయాలని నిర్ణయించుకున్నా. ఇదే నా తదుపరి చిత్రం అవుతుంది. రూ. 3000 కోట్లు వసూళ్లు చేసే చిత్రమవుతుంది. ఈ ఇద్దరిలో ఎవరు ముఖ్యమంటే నేను చెప్పలేను. ఈరోజు నేను ఈ స్థాయిలో ఉండడానికి తొలి కారణం విజయ్.. నాపై నమ్మకంతో అవకాశాలిచ్చారని అట్లీ అన్నారు. అంతేకాదు హాలీవుడ్ నుంచి ఓ ప్రముఖ స్టూడియో తనను సంప్రదించినట్లు, ప్రస్తుతం ఆ పనులు కూడా జరుగుతున్నట్లు అట్లీ చెప్పారు.

# విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

**ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ముగించాలి**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**



**వరంగల్ వాయిస్, క్రైం :** ఎన్నికల వేళ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ విధులు నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెట్రో కార్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో బుధవారం ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ల పరిధిలో పెట్రో కార్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను సీపీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీపీ మాట్లాడుతూ పెట్రోకార్ సిబ్బంది తమకు అప్పగించిన పరిధిలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. పెట్రోలింగ్ నిర్వహించే సమయంలో సిబ్బంది డేగ కన్నుతో తమ పరిసరాలను పరిశీలించాలని, ముందస్తు సమచారం సేకరించడం అవసరమన్నారు. తద్వారా శాంతి భద్రతలను పరిరక్షించడం మరింత సులభతరమవుతుందన్నారు. పెట్రోకార్ సిబ్బంది తమ విధి నిర్వహణ సమయంలో మొబైల్ వినియోగాన్ని తగ్గించాల్సి ఉంటుందని, అలాగే అత్యవసర సమయాల్లో వినియోగించే వీలుగా పెట్రోలింగ్ నిర్వహించే వేళ అత్యవసర సమయాల్లో వినియోగించేందుకు అవసరమయిన వస్తువులతో ప్రథమ చికిత్స బాక్స్‌ను కారులో ఏర్పాటు చేసుకోవాలని, తమ వ్యక్తిగత భద్రతను దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో వరంగల్ పోలీసులకు ప్రత్యేక గుర్తింపు ఉందని, దానికి తగిపట్లుగా ఎలాంటి సంఘటన జరగకుండా ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ సురేష్‌కుమార్, ఏసీపీలు జితేందర్ రెడ్డి, రమేష్‌కుమార్, జనార్ధన్ రెడ్డి, సురేందర్, ఆర్.ఐ శ్రీధర్‌తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## 18న నగరానికి అమిత్ షా

**ఎన్నికల ప్రచార సభలో పాల్గొననున్న కేంద్ర మంత్రి**

**ఖిలావరంగల్ వాకర్స్ గ్రౌండ్‌ను పరిశీలించిన బీజేపీ నేతలు**

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 18న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నగరానికి రానున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ వరంగల్ తూర్పు నియోజకవర్గం ఆధ్వర్యంలో ఖిలావరంగల్ వాకర్స్ గ్రౌండ్ లో నిర్వహించనున్న విజయ సంకల్ప సభ ప్రాంగనాన్ని బుధవారం కేంద్ర మాజీ మంత్రి పోన్ను రాధాక్రిష్ణన్ ఆధ్వర్యంలో జిల్లా నాయకత్వం పరిశీలించింది. తూర్పులో కవలం వికసించాలన్న లక్ష్యంతో 18వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు సభను ఏర్పాటు చేసినట్లు బీజేపీ నేతలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు మార్తినేని ధర్మారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు, అల్లం నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, గాడిపెల్లి రాజేశ్వర్ రావు, జిల్లా ఇంచార్జి కోమిటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పిట్టల కిరణ్, కందిమళ్ల మహేష్, డివిజన్ ఆధ్యక్షులు గోల రాజ్ కుమార్, ఎల్లబోయిన చంద్రమోహన్, ఎరుకుల రఘునయ్య, సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేష్, తూర్పు కన్వీనర్ ఇనుముల అరుణ్, బైరి శ్యాంసుందర్, బైరి నాగరాజు, ఇనుముల అజయ్, పుప్పాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యం

**తూర్పు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొండా సురేఖ**

**పండ్లు, కూరగాయల మార్కెట్‌లో విస్తృత ప్రచారం**



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కూరగాయల మార్కెట్, పండ్ల మార్కెట్ లో బుధవారం వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొండా సురేఖ ప్రచారం చేశారు. కలియ తిరుగుతూ వర్తకులతో ముచ్చటిస్తూ ఓటును అభ్యర్థించారు. చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మోడల్ కూరగాయల మార్కెట్ కు శంకుస్థాపన చేశానని గుర్తు చేశారు. నిజంగా కూరగాయలు అమ్మే వాళ్ళకు షట్టర్స్, ఫ్లాట్స్ కేటాయించకుండా బీఆర్ ఎస్ నాయకులు బహిరంగ మార్కెట్ లో అమ్ముకున్నారని ఆరోపించారు. మా ప్రభుత్వం రాగానే కూరగాయల మార్కెట్, పండ్ల మార్కెట్ అభివృద్ధి చేసి అందరికీ షెటర్స్, ప్లాట్స్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. రోడ్లమీద కూరగాయలు, పండ్లు అమ్ముకునే వారికి కచ్చితంగా స్టేటస్ ఫ్లాట్స్ వచ్చేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కూరగాయల మార్కెట్ వర్తక సంఘం నాయకులు కాసర్ల రాజు, బత్తుల నవీన్, వానల రాజు, బొల్లం రాము, కొండ హరి, గులాం దస్తగిరి, పోలేపాక ఏసు, పాపాని భాస్కర్, బేతి రాజు, నాగరాజ్, పండ్ల మార్కెట్ వర్తక సంఘం నాయకులు చెన్నమల్లు రోషన్, నాగరాజ్, సూర్యనారాయణ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, కార్పొరేటర్ గుండేటి నరేందర్, సాగర్ల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ తత్తరి లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు భాషాపాక సదానందం, కొత్తపల్లి శ్రీనివాస్, బండి సుధాకర్, తైమూర్, మంద శ్రీనివాస్, కుచన రవీందర్, ఎర్రం కమల్, పోలేపకా విశాల్, బాబు, కోగిల యాకూబ్, కట్కూరి అన్వేష్, కేదరాశి విష్ణు, మంద యశ్వంత్ సేన, దాసరి రాజేష్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు గూడ శారద, గుందం సంజన తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకెళుతున్న బీజేపీ

**27వ డివిజన్ లో పాల్గొన్న గంట రవికుమార్**

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలో నిర్వహిస్తున్న ప్రచారంలో భారతీయ జనతా పార్టీ దూసుకెళుతుంది. బుధవారం 27వ డివిజన్ లక్ష్మీ పురం, గిర్మాజిపేట, కూరగాయల మార్కెట్ గల్లీ, కృష్ణ కాలనీలో బీజేపీ తూర్పునియోజకవర్గ నాయకులు గంట రవికుమార్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కర పత్రాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు నియోజకవర్గానికి చేసిన అన్యాయాన్ని, వారి వైఫల్యాలను ఎత్తిచూపారు. స్థానిక ప్రజలతో మమేకమవుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్దులు నియోజకవర్గానికి చేసిందేమీ లేదని, వారి పదవుల కోసమే పోరాటమని ఆరోపించారు. ఎంతో మంది ఎమ్మెల్యేలు వస్తున్నారు..పోతున్నారు కాని నగరం ఏ విషయంలో కూడా అభివృద్ధికి నోచుకోకపోగా కొత్త సమస్యలు పుట్టుకొచ్చాయన్నారు. చదువుకున్న యువతకు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతుంటే, పేద ప్రజలకు జీవనోపాధి కరువయ్యిందన్నారు. పరిశ్రమలను తేవటంలో నేతలు విఫలం అయ్యారని దుయ్యబట్టారు. దీంతో ఉపాధి లేక జనం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిత్యావసర ధరలు రెండింతలయ్యాయని, బస్ చార్జీలు విపరీంగా పెంచేశారని దీంతో సామాన్యుడు జీవించాలంటేనే ఆ ధరలు తలకు మించిన భారంగా మారిందన్నారు. అవినీతి రహిత పాలనను కోరుకునే వారందరూ ఈ సారి ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి ఎర్రబెల్లి ప్రదీప్ రావును గెలిపంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్ బాబు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖబర్దార్ రాజనాల శ్రీహరి

**క్షమాపణ చెప్పకుంటే ఇంటిని ముట్టడిస్తాం**

**బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి ట్రాన్స్ జెండర్ పుష్పిత లయ**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ట్రాన్స్ జెండర్స్‌ను అవమానపరిచే విధంగా వాఖ్యలు చేసిన బీఆర్ ఎస్ రెబల్ అభ్యర్థి రాజనాల శ్రీహరి తక్షణం క్షమాపణ చెప్పాలని, లేకుంటే ఆయన ఇంటిని ముట్టడిస్తామని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి, ట్రాన్స్ జెండర్ పుష్పిత లయ హెచ్చరించారు. తూర్పు బరిలో ఒక ట్రాన్స్ జెండర్ పోటీలో ఉన్నందున పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు శ్రీహరి చేసిన ప్రకటణను ఆమె దుయ్యబట్టారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నిలిచిన మిగతా అభ్యర్థులు మగవారు కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్ సూచనల మేరకే ట్రాన్స్ జెండర్స్‌ను అవమానపరిచావా అంటూ ప్రశ్నించారు. బీఎస్పీ తరఫున ఒక ట్రాన్స్ జెండర్ బరిలో నిలిస్తే బీఆర్ఎస్ పార్టీ నాయకులు తట్టుకోలేక వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పకపోతే శ్రీహరి ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. వివాదాస్పద వాఖ్యలు చేసిన శ్రీహరిపై చర్యలు తీసుకోవాలని ట్రాన్స్ జెండర్లు డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** నగరంలోని 33వ డివిజన్ పెరుకవాడలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ డివిజన్ కార్యాలయాన్ని బుధవారం ఆ పార్టీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇంచార్జి వడ్డే కోటి, డివిజన్ అధ్యక్షులు మేరిపల్లి వినయ్, దోమకొండ రమేష్, దోరం ఆనంద్, మనమ్మ, ఉపేంద్ర, లక్ష్మిప్రసాద్, రాకేష్, ముద్దసాశ్రీను, డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com